# శ్రీరాగము -22 - వ మేళకర్త జన్యము - ఆదితాళము

ప. కరుణజూడు నిన్ను నమ్మినవాడు గదా
ఇంత పరాకేలనమ్మా ॥క

అ. సరసిజాసన మాధవ శంభు నత
చరణా భృహన్నాయకి వేగమే ॥క

చ. దీనజనావనమూర్తివి నీవని
నేను నిన్ను నెఱ నమ్మితిని
గానవినోదిని ఘననిభవేణి
కామితఫలదా సమయమిదే ॥క

చ॥ నీ మహిమాతిశయంబుల నెంతని
నే జెప్పుదునో లలితా
హేమపాంగి హిమగిరిపుత్రి
మహేశ్వరి గిరీశరమణి నీ ॥క

చ॥ శ్యామకృష్ణ పరిపాలిని శూలిని
సామజగమన కుందరదన
తామసంబిటుల సేయక నా
పరితాపములను పరిహరించి ॥క.